# లోహ తత్వాలు

| | | | |
|---|---|---|---|
| పల్లవి : | లోహమని బిగిసేవు | - | రాజునని భ్రమసేవు |
| | రాజంటే ఒక పదవి కాదు | - | రమ్మంటే రాదంట రాజు |
| పల్లవి : | లోహమని బిగిసేవు | - | రాజునని భ్రమసేవు |
| | రాజంటే ఒక పదవి కాదు | - | రమ్మంటే రాదంట రాజు |

చరణం: తళతళ మెరిసేటి బంగారమును
రాజు చేద్దామని వెండి తలచే
రాగి తోడూ లేక మనలేడు బంగారు
అని చెప్పగా పెదవి విరిచే ..లోహమని..

చరణం: చురుకుగా ఉందని సోడియాన్ని
రాజు చేయాలని పట్టు బడితే
సోడియం ను మించి చురుకు తనకుందని
సీజియమ్ము ను ముందు నెట్టె ..లోహమని..

చరణం: శక్తి గల రేడియో ధార్మిక మూలకం
యురేనియం ను రాజు చేస్తే
క్షయము చెందే గుణము తన లాగా కలదని
ఫ్రాన్షియం తమ గుట్టు విప్పె ..లోహమని..

చరణం: గాలియం ను రాజు చేయాలని
పట్టు బట్టి కొందరు అంటే
చేతబట్టిన తోడ కరిగేటి గుణముంది
పదవి తనకొద్దని చెప్పే ..లోహమని..

చరణం: తెల్లని వెండిని రాజు చేద్దామని
రాంట్జెనియము రాగం తీసే
నల్లగా అవుతుంది తన చేత గాదని
నసుగుతూ నేట్రియం చెప్పే ..లోహమని..

ignitephysics.weebly.com

NAGA MURTHY- 9441786635
Contact at : nagamurthysir@gmail.com
Visit at : ignitephysics.weebly.com

చరణం: స్థిరమైన స్థితిలోని సీసాన్ని రాజుగా
చేయాలని ప్రతిన పూనే
భిన్న స్వభావాల సీసాన్ని నమ్మడం
సరికాదు కాదంటు పలికే ..లోహమని..

చరణం: ఇన్ని చర్చలు యేల రాజుగా ప్లాటినం
తగిన వాడని కూడ బలికే
మన వాడి కన్నను మంచి వాడు మిన్నని
ప్లాటినం తన తీర్పు చెప్పే

పల్లవి : లోహమని మురవకు - లోగుట్టు మరువకు
రాజంటే ఒకరిస్తే రాదు - రాజ ధర్మము గల్ల వాడేను రాజు

పల్లవి : లోహమని మురవకు - లోగుట్టు మరువకు
రాజంటే ఒకరిస్తే రాదు - రాజ ధర్మము గల్ల వాడేను రాజు
రాజంటే ఒకరిస్తే రాదు - రాజ ధర్మము గల్ల వాడేను రాజు
రాజంటే ఒకరిస్తే రాదు - రాజ ధర్మము గల్ల వాడేను రాజు

ignitephysics.weebly.com

NAGA MURTHY- 9441786635
Contact at : nagamurthysir@gmail.com
Visit at : ignitephysics.weebly.com

రచన
వి.నాగమూర్తి

సహకారం : బాల సాహిత్యం కథల రచయిత
SAKHAMURI SRINIVASULU- 9441075753
Contact at : ssmuri1975@gmail.com

గమనిక : ఇది లోహాల వ్యథ నాటికకు సంబంధించిన పాట